**తొలి వన్డే: టాస్ ఓడిన టీమిండియా**

టీమిండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ లో భాగంగా నేడు నాగ్ పూర్ లో తొలి మ్యాచ్ జరుగుతోంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకుంది. 8 ఓవర్లు ముగిసేసరికి ఇంగ్లండ్ స్కోరు వికెట్ నష్టపోకుండా 71 పరుగులు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్ 40, బెన్ డకెట్ 30 పరుగులతో క్రీజులో ఉన్నారు. ఈ మ్యాచ్ లో విరాట్ కోహ్లీ ఆడడంలేదు. కోహ్లీ మోకాలి నొప్పితో బాధపడుతున్నాడని కెప్టెన్

# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

**చంద్రబాబుకు సీపీఐ రామకృష్ణ లేఖ**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లేఖ రాశారు. 2024-25 ఏడాదికి కేంద్ర ప్రభుత్వం ఏపీకి ఇచ్చిన నిధులకు సంబంధించి శ్వేతపత్రం విడుదల చేయాలని లేఖలో ఆయన కోరారు. రాష్ట్రానికి రావాల్సిన రూ. 3,324 కోట్లు తగ్గిన మాట నిజమా? కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది నిధుల రాక తగ్గిందని అన్నారు.

సూర్యాపేట | శనివారం | 08-02-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 356 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఈ నెల 10 నుంచి ప్రధాని మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన



2

- ఫిబ్రవరి 10 నుంచి 13 వరకు మోదీ విదేశీ పర్యటన
- 12 వరకు ఫ్రాన్స్‌లో పర్యటించనున్న మోదీ
- 12, 13 తేదీల్లో అమెరికాలో పర్యటన

న్యూఢిల్లీ,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీ నుంచి ఫ్రాన్స్, అమెరికాల దేశాలలో పర్యటించనున్నారు. ఆయన విదేశీ పర్యటనకు సంబంధించిన షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో, 12వ తేదీ నుండి 13వ తేదీ వరకు అమెరికాలో పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై కేసు

- ఈ నెల 4న వరంగల్‌లో జరిగిన బీసీ సభ
- ఈ సభలో అగ్రవర్ణాలపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు
- ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ స్థానిక నేతల ఫిర్యాదు
- దాంతో మల్లన్నపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు



హైదరాబాద్,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) కాంగ్రెస్ ఎమ్మెల్సీ చింతపండు నవీన్ అలియాస్ తీన్మార్ మల్లన్నపై అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 4న వరంగల్‌లో జరిగిన బీసీ సభలో ఆయన అగ్రవర్ణాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, చట్టపరమైన చర్యలు తీసుకోవాలంటూ స్థానిక నేతలు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాహుల్‌దేవ్ వెల్లడించారు. ఇక ఇదే సభలో చేసిన వ్యాఖ్యలపై వివరణ ఇవ్వాలంటూ పీసీసీ క్రమశిక్షణా కమిటీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు గురువారం నాడు షోకాజ్ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇటీవల రేవంత్ రెడ్డి ప్రభుత్వం బీసీ కుల గణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే.

## రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం




- మహారాష్ట్ర ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపణ
- రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, సూచనలను గౌరవిస్తున్నామన్న ఈసీ
- త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామన్న కేంద్ర ఎన్నికల సంఘం

2

## మెప్పించని ఆర్బీఐ నిర్ణయాలు...



ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడో రోజు నష్టాల్లో ముగిశాయి. ఆర్బీఐ మానిటరీ పాలసీ నిర్ణయాలు ఇన్వెస్టర్లను మెప్పించలేకపోయాయి. రెపో రేటును 25 బేసిస్ పాయింట్లు తగ్గించినప్పటికీ... బ్యాంకుల్లో లిక్విడిటీ పెంచేందుకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్ ను దెబ్బతీసింది.



## మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుంది

### - అంతా అదిష్టానం ఇష్టమే

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

- కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లే..
- కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతాం
- రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు

2

హైదరాబాద్,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) తెలంగాణ కేబినెట్ విస్తరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్లేనని ఆయన స్పష్టం చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా ఆయన ఈరోజు మీడియాతో మాట్లాడుతూ, మంత్రివర్గంలో ఎవరు ఉండాలనేది అధిష్ఠానం నిర్ణయిస్తుందన్నారు. తాను మాత్రం ఎవరి పేరునూ ప్రతిపాదించడం లేదన్నారు.

## కేటీఆర్‌కు నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ నుండి ప్రత్యేక ఆహ్వానం

- ఏప్రిల్ 19న జరిగే ఐబీసీ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆహ్వానం
- పెట్టుబడులను ఆకర్షించేందుకు కేటీఆర్ కృషి చేశారని ప్రశంస
- హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దారని కితాబు



హైదరాబాద్,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు అమెరికాలోని ఇల్లినాయిస్‌లో గల ప్రతిష్ఠాత్మక నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ నుండి ప్రత్యేక ఆహ్వానం అందింది. ఈ ఏడాది ఏప్రిల్ 19న జరిగే ఐబీసీ 2025 సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించాలని నార్త్ వెస్టర్న్ యూనివర్సిటీ ఆహ్వానించింది. పదేళ్ల పాలనలో తెలంగాణకు ప్రముఖ కంపెనీల నుండి పెట్టుబడులను ఆకర్షించడంలో కేటీఆర్ చేసిన కృషి అద్భుతమని నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ ఈ సందర్భంగా కొనియాడింది. హైదరాబాద్‌ను ఉపాధి అవకాశాల గనిగా తీర్చిదిద్దారని ప్రశంసించింది. తెలంగాణ పదేళ్ల పారిశ్రామిక ప్రగతి ప్రస్థానం స్ఫూర్తిదాయకమని పేర్కొంది.

## ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు...

- ఈసారి 15 రోజుల పాటు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం
- ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ
- సభకు పూర్తి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని మంత్రులకు చంద్రబాబు సూచన



అమరావతి,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 24 నుంచి జరగనున్నాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగంతో అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు తెరలేవనుంది. ఈ నెల 27న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై అసెంబ్లీలో చర్చ చేపట్టనున్నారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలను మొత్తం 15 పని దినాల పాటు నిర్వహించాలనే యోచనలో కూటమి ప్రభుత్వం ఉంది. మొదటి రోజు బీఏసీ సమావేశం తర్వాత సభ జరిగే రోజుల సంఖ్యపై స్పష్టత రానుంది. ఇక, ఫిబ్రవరి 28న బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో, సభకు పూర్తి స్థాయి సబ్జెక్టుతో సిద్ధమై రావాలని సీఎం చంద్రబాబు మంత్రులకు స్పష్టం చేశారు.

## శంషాబాద్‌లో అక్రమ హోర్డింగ్‌లను తొలగించిన హైడ్రా అధికారులు

- బెంగళూరు జాతీయ రహదారికి అనుకొని ఇరువైపుల హోర్డింగుల ఏర్పాటు
- మున్సిపల్ అధికారులతో కలిసి తొలగించిన హైడ్రా
- అక్రమ డంపింగ్‌పైనా కఠినంగా వ్యవహరించాలని హైడ్రా నిర్ణయం



హైదరాబాద్,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో హైడ్రా అధికారులు అక్రమ హోర్డింగులను తొలగించారు. బెంగళూరు జాతీయ రహదారికి ఇరువైపులా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన హోర్డింగులను మున్సిపల్ అధికారులతో కలిసి హైడ్రా తొలగించింది. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 17 హోర్డింగ్‌లను అనుమతి లేకుండా ఏర్పాటు చేసినట్లు అధికారులు గుర్తించారు. మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేయడంతో హైడ్రా రంగంలోకి దిగి వాటిని తొలగించింది. అక్రమ హోర్డింగ్‌లపై చర్యలు కొనసాగుతాయని హైడ్రా అధికారులు తెలిపారు. ఇదిలా ఉండగా, నిర్మాణ రంగ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలను అక్రమంగా డంప్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హైడ్రా నిర్ణయించింది. చెరువులు, నాలాలు, ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోసే వాహనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. అక్రమంగా వ్యర్థాలు డంప్ చేస్తున్న నాలుగు టిప్పర్లను హైడ్రా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు సీజ్ చేశాయి.

## మస్తాన్‌సాయి వ్యవహారంలో కీలక పరిణామం

- ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేసిన అధికారులు
- మస్తాన్‌సాయి డ్రగ్స్ దందాపై ఆరా తీస్తున్న యాంటీ నార్కోటిక్ బృందం
- కీలక ఆధారాలు సేకరించిన అధికారులు

హైదరాబాద్,ఫిబ్రవరి07,(నిజం చెపుతాం) రాజ్ తరుణ్, లావణ్య కేసుతోపాటు యువతుల ప్రైవేటు వీడియోలను సేకరించి బెదిరింపులకు పాల్పడుతున్న మస్తాన్ సాయి అరెస్టు వ్యవహారంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో యాంటీ నార్కోటిక్స్ పోలీసులు రంగంలోకి దిగారు. ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. మస్తాన్‌సాయి డ్రగ్స్ దందా గురించి యాంటీ నార్కోటిక్స్ పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇప్పటికే కీలక ఆధారాలు సేకరించారు. టాస్క్‌ఫోర్స్‌తో కలిసి సైబరాబాద్ నార్కోటిక్ బ్యూరో పనిచేస్తోంది. లావణ్య ఫిర్యాదుతో పోలీసులు మస్తాన్‌సాయిని అరెస్ట్ చేశారు. నార్సింగి పోలీసులు అతడిని ఏడు రోజుల కస్టడీకి కోరారు.

## రేషన్ కార్డులేని వారికి మీసేవ కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

- మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిన ప్రభుత్వం
- దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను కోరిన పౌరసరఫరాల శాఖ
- మార్పులు అవసరమైన వారికీ అప్‌డేట్ చేసుకునే వెసులుబాటు

రేషన్ కార్డులు లేని నిరుపేదలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్తను అందించింది. రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ప్రజలకు ఊరటనిచ్చింది. లబ్ధిదారుల నుంచి రేషన్ కార్డుల కోసం దరఖాస్తులను స్వీకరించాలని మీసేవ కమిషనర్‌ను పౌరసరఫరాల శాఖ కోరింది.

# పద్మశాలీ సంక్షేమ సంఘం 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, ఫిబ్రవరి 7(నిజం న్యూస్) మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో ఈరోజు శుక్రవారం నాడు మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలీ సంక్షేమ సంఘం (రిజి. నెం. 30/2019) ఆధ్వర్యంలో పద్మశాలీ కుల దైవం శ్రీ మార్కండేయ స్వామి శుభాశీస్సులతో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గంలోని వివిధ మండలాల పద్మశాలీ కులబంధువులతో పాటు బీసీ సంఘం నాయకులు హాజరయ్యారు. బీసీలంతా ఐక్యంగా ఉండి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు వక్తలు ఆకాంక్షించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మిర్యాలగూడ నియోజకవర్గ పద్మశాలీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిల్లలమర్రి రవికుమార్, శాశ్వత గౌరవాధ్యక్షుడు తీరం దాసు వేణుగోపాల్, కన్వీనర్ పున్న రాములు, గౌరవాధ్యక్షులు చెరుపల్లి పట్టాభి రామయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టిప్రోలు రమేష్, ప్రధాన కార్యదర్శి చిలువేరు బిక్షం పాల్గొన్నారు. అలాగే, రాష్ట్ర బీసీ నాయకులు కోలా సైదులు, బీసీ నాయకులు కంచి సత్యనారాయణ, బీసీ జేఏసీ రాష్ట్ర నాయకులు దాసరాజు జయరాజు, బీసీ జేఏసీ కో-కన్వీనర్ చేగొండి మురళి యాదవ్, మిర్యాలగూడ విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు ఈశ్వర చారి, బీసీ నాయకులు నాగభూషణం, నందిపాడు మండల అధ్యక్షుడు రావిరాల ప్రకాష్, నక్కా సత్య, రిటైర్డ్ ప్రిన్సిపాల్ సైదులు, ఐదు మండలాల నుండి వచ్చిన పద్మశాలీ కుల పెద్దలు, బీసీ సంఘం నాయకులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానం నిర్ణయిస్తుందన్న ముఖ్యమంత్రి

ప్రతిపక్ష నేతలపై కేసుల విషయమై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. కేసుల విషయంలో చట్ట ప్రకారం వెళతామన్నారు. ప్రతిపక్ష నేతలను త్వరగా అరెస్ట్ చేసి జైల్లో వేయాలనే ఆలోచన తమకు లేదన్నారు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా తాము పని చేస్తున్నామని ఆయన అన్నారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని తాము కుల గణన సర్వే చేశామని ముఖ్యమంత్రి తెలిపారు. కుల గణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లవుతుందన్నారు. కుల గణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగినట్లు తెలిపారు. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చిందని, రెండ్రోజుల్లో ప్రకటన ఉంటుందని ఆయన తెలిపారు.

**రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ కోరలేదు...**

తాను రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్‌ను కోరలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాహుల్ గాంధీతో తన అనుబంధంపై తెలియని వాళ్లు మాట్లాడితే తనకేం సంబంధమన్నారు. ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయని ఆయన తెలిపారు. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే తాను ముందుకు సాగుతానన్నారు. వ్యక్తిగత నిర్ణయాలు ఉండవన్నారు. పార్టీ ఇచ్చిన పనిని పూర్తి చేయడమే తన లక్ష్యమన్నారు. తనకు పని చేసుకుంటూ వెళ్లడమే తెలుసునని, ప్రతి విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు.

# హనుమాన్ పేట అభివృద్ధికి నేతృత్వం వహించిన కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్ కు ఘన సన్మానం

మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (నిజం న్యూస్)మిర్యాలగూడ: మున్సిపల్ కౌన్సిలర్‌గా ఐదేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకుని, మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ పేట అభివృద్ధికి విశేష కృషి చేసిన చిలుకూరి రమాదేవిశ్యామ్‌లను సాయిబాబా గుడి కమిటీ సభ్యులు, వార్డు పెద్దలు ఘనంగా సన్మానించారు. హనుమాన్ పేటను మున్సిపాలిటీ స్థాయిలో ఆదర్శంగా నిలిపి, అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఈ దంపతుల కృషి మరువలేనిదని పెద్దలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పద్మశెట్టి కోటేశ్వరరావు, కూరపాటి సాంబాశివారావు, గోబ్బురి పద్మ, పెండ్యాల పద్మ, పాపిరెడ్డి, సైదులు, రామారావు సాయి, మహేష్ తదితరులు పాల్గొని, కౌన్సిలర్ రమాదేవిశ్యామ్‌ల సేవలను కొనియాడారు. హనుమాన్ పేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన ఈ దంపతులకు అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థాయిలో సేవలు అందించాలని ఆకాంక్షించారు.



# రాహుల్ గాంధీ ఆరోపణలపై స్పందించిన కేంద్ర ఎన్నికల సంఘం

రాహుల్ గాంధీ సహా పలు రాజకీయ పార్టీలు లేవనెత్తిన ప్రశ్నలను, చేసిన సూచనలను తాము గౌరవిస్తున్నామని, వాటిపై త్వరలో లిఖితపూర్వకంగా స్పందిస్తామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. మహారాష్ట్ర ఓటర్ల జాబితాలో అవకతవకలు చోటు చేసుకున్నాయంటూ రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై ఈసీ ఈ విధంగా స్పందించింది. మహారాష్ట్ర ఓటర్లకు సంబంధించిన పూర్తి వాస్తవాలను, విధానపరమైన అంశాలతో కూడిన సమాధానాన్ని కమిషన్ అందజేస్తుందని తెలిపింది. ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ప్రతిపక్షాలకు చెందిన పార్టీలు ఒక బృందంగా ఏర్పడి ఓటర్ల సంఖ్యపై అధ్యయనం చేస్తున్నాయని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాలకు చెందిన ఎందరో ప్రజల ఓట్లను ఓటర్ల జాబితా నుండి తొలగించారని, కొన్ని ప్రాంతాల్లో పోలింగ్ బూత్‌లు ఉన్నప్పటికీ అక్కడి ఓటర్లను మరో కేంద్రానికి మార్చారని ఆయన ఆరోపించారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాలను తమకు ఇవ్వాలని ఈసీని కోరామని ఆయన తెలిపారు. దీని ద్వారా కొత్తగా చేరిన ఓటర్లు ఎవరనేది కచ్చితంగా తెలుస్తుందని ఆయన అన్నారు. ఎంతమంది ఓటర్లను తొలగించారో, ఎంతమందిని ఒక బూత్ నుంచి మరో బూత్‌కు బదిలీ చేశారో కూడా తెలుస్తుందన్నారు. అయితే, దీనికి సంబంధించి ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాలేదని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగలేదని, అందుకే ఓటర్ల జాబితాను తమకు ఇచ్చేందుకు ఈసీ ఆసక్తి చూపడం లేదని ఆయన విమర్శించారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థాన 92 వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి7,(నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపూరం మండలం సర్వేల్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం 92 తొంబై రెండవ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి.దేవాలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి ఉప్పల లింగస్వామి కి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నారాయణపూర్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ్మా,పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,గునిగంటి రాజు,బోయ అనిల్,బాజా ఆంజయ్య,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



# విశ్వకర్మ పథకం కింద కార్పెంటర్ మధుచారికి ఉచిత కిట్ అందజేత



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (నిజం న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం ద్వారా దేశవ్యాప్తంగా 18 కులాల వారికి వారి సంప్రదాయ వృత్తులను బలోపేతం చేసే లక్ష్యంతో ఉచిత శిక్షణ, ధ్రువీకరణ పత్రాలు, అలాగే అవసరమైన పనిముట్లు పంపిణీ చేయడం జరుగుతోంది. ఈ పథకం కింద హనుమాన్ పేటకు చెందిన కార్పెంటర్ మధుచారికి నేడు విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మలపల్లి హనుమంత రెడ్డి, కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున చారి, రామాచారి, గౌరవ అధ్యక్షులు హనుమా చారి, సాంబశివారావు, రామారావు, హరిబాబు, జానకిరామ్, గడగొజు శేఖర్, వెంకటాచారి, నాగచారి చేతుల మీదుగా ఉచిత కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా విశ్వకర్మ పథకం అసెంబ్లీ కన్వీనర్ చిలుకూరి శ్యామ్ మాట్లాడుతూ, ఈ పథకం 2028 వరకు కొనసాగనున్నందున అర్హులైన వారంతా త్వరగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ కుల వృత్తులను ప్రోత్సహిస్తూ ఆయా వృత్తిదారులకు ఆర్థికంగా సహాయపడేందుకు ఈ పథకాన్ని అమలు చేస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక కార్పెంటర్లు, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఈ నెల 10 నుంచి ప్రధాని మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటన

ప్యారిస్‌లో జరిగే ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన ప్రధానమంత్రి మోదీ ఫ్రాన్స్‌కు బయలుదేరతారు. ఫ్రాన్స్ అధ్యక్షుడితో కలిసి ఏఐ యాక్షన్ కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహిస్తారు. ఆ తర్వాత అక్కడి న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధానమంత్రి పరిశీలిస్తారని విక్రమ్ మిస్రీ తెలిపారు. 12వ తేదీ సాయంత్రం ఆయన ఫ్రాన్స్ నుండి బయలుదేరి వాషింగ్టన్ చేరుకుంటారు. 13వ తేదీ ఉదయం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమవుతారని సమాచారం. ఈ సందర్భంగా పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది.

# ప్రతి రైతుకు రైతు భరోసా అందుతుంది

**- ఇచ్చిన మాట నెరవేర్చుకుంటున్న కాంగ్రెస్ పార్టీ**

**- కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి**

సంస్థాన్ నారాయణపురం,ఫిబ్రవరి7,(నిజం చెపుతాం):ప్రతి రైతుకు రైతుబంధు అందుతుంది కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే నెరవేర్చి తీరుతుంది అని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మునగాల రమణారెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పద్యంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఒక ఎకరా లోపు గల రైతులకు అందరికీ రైతు భరోసా నిధులు జమ అయ్యాయని తెలిపారు. కొద్దిరోజుల్లోనే రైతులందరికీ రైతు భరోసా అందుతుందన్నారు. మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని కూడా నెరవేర్చని బిఆర్ఎస్ పార్టీ,కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలకు ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు. ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు. ప్రస్తుతం



ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి హయాంలో మునుగోడు నియోజకవర్గం మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. రాబోయే గ్రామపంచాయతీ,ఎంపీటీసీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయ ఢంకా మ్రోగిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# గీతా మందిరం 27వ వార్షికోత్సవం

నకిరేకల్ ఫిబ్రవరి 7 ( నిజం చెప్తాం ) నకిరేకల్ పట్టణంలోని మూసి రోడ్డు నందు ఉన్న గీతా మందిరంలో 27వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీకృష్ణ భగవాన్ కు లక్ష పుష్పార్చన నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దైద రవీందర్ హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొని భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు



# పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలి

**-జేఏసీ మారం శ్రీనివాస్**

మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (నిజం న్యూస్) మిర్యాలగూడ: పెన్షనర్లకు ఆదాయపు పన్ను రద్దు చేయాలని జేఏసీ నాయకులు మారం శ్రీనివాస్, ఆంజనేయులు, షఫీ, విజయ్ కుమార్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తుముల నారాయణ, నామిరెడ్డి దయాకర్ రెడ్డి, సల్మాన్, గుడిసెల ముత్తయ్య అన్నారు. మిర్యాలగూడ విద్యుత్ ఉద్యోగుల కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, ఉద్యోగులు 30 సంవత్సరాలకుపైగా ప్రభుత్వ సేవ చేసి, రిటైర్మెంట్ అనంతరం జీవన భృతిగా పొందుతున్న పెన్షన్ ఆదాయం కాదని, దానికి ఆదాయపు పన్ను విధించడం అన్యాయమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవిత కాలంలోనే ఇన్కమ్ ట్యాక్స్ చెల్లించినప్పటికీ, పెన్షన్‌కు మళ్లీ ట్యాక్స్ విధించడం అనుచితం అని జేఏసీ నేతలు పేర్కొన్నారు. ఉద్యోగుల జీతాలు, వ్యాపార లాభాలు, పారిశ్రామిక వేత్తల ఆదాయమే ట్యాక్స్ పరిధిలోకి రావాలని, కానీ రిటైర్డ్ ఉద్యోగులకు అందజేస్తున్న భృతిని ఆదాయంగా లెక్కించకూడదని స్పష్టం చేశారు. ఈ మేరకు గౌరవనీయ కోర్టులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి పెన్షన్లపై ఆదాయపు పన్నును రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ర రామ్ రెడ్డి, వనం పర్వతాలు, రాంబాబు, వీరభద్రరావు, శివ, రాజేశ్వరరావు, రవీందర్, ఈసుమియా సత్తార్, కృష్ణారావు, మురళీధర్ రావు, నరసింహారావు, రామారావు, కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కులగణన రిపోర్ట్ పున: సమీక్షకు డిమాండ్

**%-% అంబేద్కర్ విగ్రహానికి బీసీ నేత లింగంగౌడ్ వినతి**

మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన సమగ్ర కులగణన రిపోర్ట్‌ను వ్యతిరేకిస్తూ, దీనిని పున: సమీక్షించాలని బీసీ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ మాట్లాడుతూ, “కులగణన సర్వే పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను మోసం చేసింది. ఈ గణన సంపూర్ణంగా, శాస్త్రీయంగా జరగలేదు” అని పేర్కొన్నారు. అయితే, ప్రభుత్వం బీసీల జనాభా తక్కువగా చూపి, అగ్రకులాల జనాభాను ఎక్కువగా చూపించిందని ఆయన ఆరోపించారు. “స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం 42 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో ప్రకటించిన ప్రభుత్వం, ఇప్పుడు మాత్రం పార్టీ పరంగా 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉంది” అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. కులగణనలో జరిగిన తప్పులను తక్షణమే సరిచేయాలని, లేదంటే కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని లింగంగౌడ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, దోనేటి శేఖర్, నక్క నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# గ్రంథాలయంలో విద్యార్థులకు అల్పాహారం

**- లైన్స్ క్లబ్ మిర్యాలగూడ భాస్కర్ క్లబ్ సేవా కార్యక్రమం**



మిర్యాలగూడ ఫిబ్రవరి 7 (నిజం న్యూస్)మిర్యాలగూడ: లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ భాస్కర్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. చాటర్ ప్రెసిడెంట్ మురారి, భాగ్యలక్ష్మి దంపతులు తమ కుమారుడు రాఘవేంద్ర జన్మదినం సందర్భంగా మరియు శ్రీనివాస్ చౌదరి–లక్ష్మి దంపతుల తల్లి వర్ధంతి పురస్కరించుకుని గ్రంథాలయంలో చదువుకునే విద్యార్థులకు అల్పాహారం, అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మిర్యాలగూడ ఎమ్మార్వో హరిబాబు, ఎంఈఓ బాలునాయక్ లైబ్రరీలో అవసరమైన పుస్తకాలను అందజేశారు. బియ్యం నాయుడు, దివ్యాంగుల క్లబ్ ప్రెసిడెంట్ సింగు రాంబాబు, కోల సైదులు ముదిరాజ్, సేవిత శ్రీనివాస్, గట్టు వెంకటేశ్వర్లు, సింగరికొండ ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమం విద్యార్థులకు ఎంతో మేలు చేసిందని పాల్గొన్నవారు అభిప్రాయపడ్డారు.

# సాగునీటి కోసం సీఎం,మంత్రులకు ఉత్తరాలు పంపిన రైతులు



రాజపేట,ఫిబ్రవరి 7(నిజంచెపుతాం) కాళేశ్వరం 15వ ప్యాకేజి ద్వారా రాజపేట మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను నీటితో నింపి ఇక్కడి రైతా గాని ఆదుకోవాలని,మండల రైతులు జేఏసీగా ఏర్పడి 22 రోజులు గా నిరసన కార్యక్రమాలు చేస్తున్నారు. సాగునీటి కోసం మూడు వారాలుగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్పందించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఉత్తరాలు పంపి తమ సమస్యను పరిష్కరించాలని వేడుకున్నారు. సందర్భంగా రైతులు మాట్లాడుతూ.రాజపేట మండలం మీదుగా గోదావరి జలాలు తుంగతుర్తికి పోతున్న రాజపేట మండలానికి ఎటువంటి ప్రయోజనం లేదని, చెరువులు వట్టిపోయి, భూగర్భ జలాలు అడుగంటాయని, ప్రజా ప్రభుత్వం గా చెప్పుకునే కాంగ్రెస్ పెద్దలు స్పందించి తమకు సాగునీరు అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ ఎర్ర గోకుల జశ్వంత్,గౌరవ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్,పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఉపేందర్, చిగుళ్ల బీరయ్య, నాగపురి పుల్లయ్య, చింతల దాసు,గంధమల సురేష్,కోయ రాజనర్సు, రాజయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు

# రమాబాయి అంబేద్కర్ గొప్ప త్యాగమూర్తి



**- అంబేద్కర్ చౌరస్తాలో ఘన నివాళులు**

మునుగోడు ఫిబ్రవరి 07 (నిజం న్యూస్): జాతికోసం నలుగురు బిడ్డలను పోగొట్టుకున్న ఒక మహాతల్లి రమాబాయి అంబేద్కర్ అని పెరుమాల్ల ప్రమోద్ కుమార్ అన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి సందర్భంగా మునుగోడు అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యములో మాతా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు..ఆమె సేవలను కొనియాడారు..ఈ సందర్భంగా పెరుమాళ్ళ ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ రమా బాయ్ అంబేద్కర్ ఒక దళిత నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నప్పుడే వివాహం చేసుకొని,డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చదువుకోవడానికి ఎన్నో కష్టాలు పడి కుటుంబ బారాని మోసి,బహుజన బిడ్డల భవిష్యత్ కోసం తన బిడ్డలను త్యాగం చేసిన త్యాగమూర్తి మాతా రామాబాయి అంబేద్కర్ అని గుర్తుకు తెచ్చారు. సామాజిక సమరత్వం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప వ్యక్తి రమాబాయి అంబేద్కర్ అన్నారు. యువతీ యువకులు రమాబాయి అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో పెరుమాల్ల ప్రమోద్ కుమార్,రెడ్డిమళ్ల యాదగిరి, ముచ్చపోతుల శ్రీకాంత్,నిరుడు సైదులు,బొల్లు సైదులు,పెరుమాల్ల ప్రణయ్ కుమార్,బెల్లపు బాల శివరాజ్,రెడ్డిమల్ల వెంకట్, బసనగ్ర రాము,జంగిలి నాగరాజు,గాలి జీవన్,బెల్లపు ప్రసాద్,ముచ్చపోతుల పవన్ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు...

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 07 నిజం న్యూస్ మరిపెడ మండల కేంద్రంలోని ఆర్జేఆర్ఎం డిగ్రీ కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నటువంటి బ్లాక్ స్థాయి క్రీడలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల రెవెన్యూ ఆఫీసర్ దొడ్డ సైదులు పాల్గొని ప్రారంభించారు వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రీడారంగంలో అత్యున్నత స్థాయిని చేరుకోవాలంటే మంచి నైపుణ్యం, శారీరక దృఢత్వం కలిగి ఉండాలని వారు అన్నారు అదేవిధంగా కళాశాల ప్రిన్సిపాల్ బానోతు లక్పతి గారు మాట్లాడుతూ నెహ్రూ యువ కేంద్రం వారు క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషకరమైన విషయం ఇలాగే ప్రతి సంవత్సరం కూడా వారు నిర్వహించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నవయుగ విజన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ వీరన్న నాయక్, యువ చైతన్య యూత్ అసోసియేషన్ అధ్యక్షులు ధరావత్ రాజేందర్ నాయక్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. వీరన్న, దేవేందర్, నరేందర్, సురేష్, రాజా, ఉపేందర్, ప్రియాంక, భార్గవి, అనిత మరియు తదితరులు పాల్గొన్నారు

# శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)నూతన కమిటీ ప్రమాణ స్వీకారం



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఫిబ్రవరి 07 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోనీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం (రామాలయం బంగ్లా)లో ఎన్నుకోబడిన నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహొత్సవం శుక్రవారం ఉదయం ఆలయంలో జరిగింది. ఆలయ శాశ్వత ఛైర్మన్,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి,వైస్ చైర్మన్ నూకల అభినవ్ రెడ్డి,ఇన్చార్జి గంట్ల రంగారెడ్డి, కార్యదర్శి మరియు కోశాధికారి ఉల్లి శ్రీనివాస రావు,కమిటీ సభ్యులు ఉప్పల నాగేశ్వర్ రావు,వెంపటి, వెంకటేశ్వర్లు, బోనగిరి సత్యనారాయణ,వెంపటి. కృష్ణమూర్తి,మచ్చా వెంకట నర్సయ్య,బోడ రూపా నాయక్ ,వెరమరెడ్డి నర్సింహారెడ్డి,తల్లాడ మురళి,ఉప్పల కృష్ణ మూర్తి, కొంపెల్లి. వేణుగాపాల్ రెడ్డి, గుండగాని బాబురావు, గూడూరు నాగేశ్వర్ రావు,వుల్లి విద్యారాణి, బూరుగు దిలీప్ కుమార్ చే ఆలయ అర్చకులు సుదర్శన్ బట్టర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి స్నేహ యూత్ అధ్యక్షులు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. రామసహాయం సురేందర్ రెడ్డి నిర్ణయం మేరకు కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైనా కమిటీ సభ్యులు హైందవ ధర్మాన్ని కాపాడుతూ ఆలయ అభివృద్ధికి పాటుపడతామనీ తెలిపారు.

# వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ద్వాజారోహన శంకుస్థాపన కార్యక్రమానికి హాజరైన డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఫిబ్రవరి 7(నిజం న్యూస్ ) నర్సంపేట లోని స్థానిక వెంకటేశ్వర స్వామి టెంపుల్ లో ద్వాజారోహన శంకుస్థాపన కార్యక్రమం లో పాల్గొని కొబ్బరికాయ కొట్టి ఎలాంటి ఆటంకాలు లేకుండా గుడి నిర్మాణం త్వరగా పూర్తి కావాలని స్వామివారిని కోరుకున్న బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి లిఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ వడ్డేపల్లి నరసింహా రాములు, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి, బీజేపీ నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, ఖానాపూర్ మండల అధ్యక్షులు రాథరపు అశోక్,నల్లబెల్లి మండల అధ్యక్షులు తడుక వినయ్, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ గంగిడి మహేందర్ రెడ్డి, బోద్దిరెడ్డి ప్రతాప్ రెడ్డి, దుంకదువ్వ రంజిత్, మురహరి విజయ్, సీనియర్ నాయకులు ఠాకూర్ రవీందర్ సింగ్ (చిన్న) కొంపెల్లి రాజేందర్,కాసుల నాగేంద్రబాబు, పొనుగోటి రవీంద్ర చారి, ఠాకూర్ విజయ్ సింగ్, నర్సంపేట ఎస్టి మోర్చా అధ్యక్షులు బానోత్ రాజేందర్, కాసుల నాగేంద్రబాబు యువ మోర్చా జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు పల్లకొండ శ్రీనివాస్, కార్తీక్, బన్నీ, అశోక్, ఆకుల హైమంత్, మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు

# మునుగోడు మండల ప్రజలకు ముఖ్య సమాచారం



మునుగోడు ఫిబ్రవరి 07 (నిజం న్యూస్): జనవరి 19న మునుగోడు లో ని లిమన ప్రియతమ నాయకులు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి క్యాంపు కార్యాలయం లో ఉచిత కంటి వైద్య శిబిరం లో ఆపరేషన్ కి సెలెక్టయి ఆపరేషన్ చేసుకున్న వారికి ఫిబ్రవరి 9 (ఆదివారం) న మరో సారి డాక్టర్లు చూడబడును...ఉచిత కంటి వైద్య శిబిరం లో అపరేషన్ కి సెలెక్ట్ అయి ఇప్పటివరకు ఆపరేషన్ చేయించుకొని వారిని ఇదేరోజు(ఫిబ్రవరి 9) మునుగోడు క్యాంపు కార్యాలయం నుండి హైదరాబాద్ కు తీసుకెళ్తారు..సమయం:- ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు డాక్టర్లు చూస్తారు...

# వివాహిత అదృశ్యం



చౌటుప్పల్,ఫిబ్రవరి 7(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల పరిధిలో వివాహిత అదృష్యమైన సంఘటన చోటుచేసుకుంది. చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం చౌటుప్పల్ మండలం పీపుల్ పహాడ్ గ్రామానికి చెందిన బోధసు రాము తండ్రి బుచ్చయ్య వయసు(37) సంవత్సరంలు కులం వడ్డెర అను అతనికి ఇద్దరు కుమారులు కలరు. అతని భార్య పేరు హరిత(32)తేదీ 6-2-2025 రోజున ఉదయం సుమారు 9:00గంటలకు బోదాసు రాము పనికి వెళ్లగా అతని కుమారులు కూడా స్కూలుకు వెళ్ళినారు. అదేరోజు బోదసు రాము తిరిగి సాయంత్రం 5:00 గంటలకు ఇంటికి వచ్చేసరికి అతని భార్య హరిత కనిపించకపోవడం తో హరిత ఆచూకీ గురించి చుట్టుపక్కల మరియు బంధువులు ఇండ్లలో వెతికిన ఆచూకీ లభించనందున స్థానిక పోలీస్ స్టేషన్ చౌటుప్పల్ లో తన భార్య ఆచూకీ గురించి దరఖాస్తు ఇచ్చాడని సిఐ జి.మన్మధ కుమార్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# నూతన కిడ్స్ వేర్ ప్రారంభోత్సవం



చౌటుప్పల్,ఫిబ్రవరి 7(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో కాంప్లెక్స్ దగ్గర కిడ్స్ వేర్ నూతన షాప్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుబోయ దేవేందర్,మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నర్సింహా గౌడ్,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్,మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు లింగస్వామి గౌడ్,షాప్ యజమాని జక్కల నరేందర్ యాదవ్,శ్రీశైలం యాదవ్,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలంలో అనధికారిక చికెన్ షాపుల కలుష్య ప్రభావం

**- కోళ్ల వ్యర్థాలను రోడ్లపై పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి .**

**- అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తున్న చికెన్ షాపులను తక్షణమే సీజ్ చేయాలి.**

**- కోళ్ల వ్యర్థాలను నిర్లక్ష్యంగా పారవేస్తున్న వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**- సంబంధిత అధికారులు తక్షణం స్పందించి, సమస్యను పరిష్కరించాలి.**

**- సమస్యను పట్టించుకోని సంబంధిత కార్యదర్శులకు నోటీసులు జారీ చేయాలి.**

**- అదనపు పరిశుభ్రతా చర్యలు తీసుకొని, పరిసరాలను శుభ్రం చేయాలి.**

**- చికెన్ సెంటర్ లపై నోటీసులు జారీ చేయని కార్యదర్శులను తక్షణమే సస్పెండ్ చేయాలి.**

**- పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బానోత్ దేవేందర్**



బయ్యారం :ఫిబ్రవరి. 07.(నిజం చెపుతాం )మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలో అనధికారికంగా వ్యాపారం నిర్వహిస్తూ, కోళ్ల వ్యర్థాలను నిర్దిష్ట నియమనిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై పారవేస్తున్న చికెన్ షాపులను వెంటనే సీజ్ చేయాలని దేవేందర్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రధాన రహదారిపై చెత్తగా మారుతున్న కోళ్ల వ్యర్థాలు ప్రస్తుతం బయ్యారం నుండి మహబూబాబాద్ వెళ్లే ప్రధాన రహదారి, ముఖ్యంగా బయ్యారం పాకాల బ్రిడ్జి సమీపంలో,చికెన్ వ్యర్థాల కలుష్యంతో ప్రజలు, ఆవ్యర్థల, కుళ్ళిన వాసన తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నారు. అనేక చికెన్ సెంటర్లు వ్యర్థాలను తగిన విధంగా నిర్వహించకుండా, నిర్లక్ష్యంగా రహదారిపై పారవేయడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వ్యాపిస్తోంది. దీనివల్ల ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు. వర్షాకాలంలో ఈ వ్యర్థాలు నీటిలో కలిసిపడి తీవ్ర పారిశుద్ధ్య సమస్యలకు దారితీస్తాయి. పర్యావరణం కలుషితం కావడంతో పాటు, రోడ్లపై తేమ పెరిగి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడుతున్నాయి. స్థానిక ప్రజలు దీని వల్ల తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ప్రజలు మాత్రమే కాకుండా, వాహనదారులు కూడా ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు అని అన్నారు. రోడ్లపై వ్యర్థాల కారణంగా ప్రమాదాలు సంభవించే అవకాశాలు పెరుగుతున్నాయి సూచించారు. ఈ సమస్యను గత కొన్ని రోజులుగా స్థానిక ప్రజలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, తగిన చర్యలు తీసుకోవడంలో తీవ్ర నిర్లక్ష్యం కనబరుస్తున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి,





బాధ్యులను శిక్షించాలని దేవేందర్ డిమాండ్ చేశారు. ఈ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వాన్ని ఒత్తిడికి గురిచేయడానికి ప్రజలు కూడా ముందుకు రావాలని దేవేందర్ విజ్ఞప్తి చేశారు. పర్యావరణం మరింత కలుషితం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులకు ఫిర్యాదులు అందజేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు ఈ సమస్యను పరిష్కరించడంలో మరింత చురుకుగా వ్యవహరించాలని, లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని దేవేందర్ హెచ్చరించారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు, ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించి ప్రతి ఒక్కరూ బా



# గజిటెడ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సుగురు వరప్రసాద రావు

**- ఘనంగా సన్మానించిన వివిధ ఉద్యోగ సంఘాలు**
**- ఎం,ఈ,ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)ఇటీవల వనపర్తి జిల్లా గజిటెడ్ ఉద్యోగుల వనపర్తి జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సుగురు వరప్రసాద రావుని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల మద్దిగట్ల, మోజర్ల హై స్కూల్ ఉపాధ్యాయ బృందం మరియు స్కూల్ కాంప్లెక్స్ లోని ఉపాధ్యాయులు శాలువతో సన్మానించి అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా అఖిలభారత ఎం,ఈ,ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు గద్వాల కృష్ణ మరియు తపస్ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పక్షపాతి, నిరంతరము ఉపాధ్యాయుల యొక్క సమస్యల పరిష్కారం ఎడల చొరవ చూపే నాయకుడు ఎస్ వరప్రసాద రావు ని జిల్లా గజిటెడ్ ఉద్యోగుల అధ్యక్షులుగా ఎన్నుకోవడం అభినందనీయమని తెలియజేశారు. జిల్లా అన్ని శాఖల ఉద్యోగుల యొక్క పెండింగ్ బిల్లులు మరియు రిటైర్డ్ ఉద్యోగుల యొక్క రిటైర్డ్ బెనిఫిట్స్ సకాలంలో ప్రభుత్వం అందించే విధంగా గెజిటెడ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షులుగా కృషి చేయాలని కోరారు.కార్యక్రమంలో డి.రణ్ దీవ్, వెంకటస్వామి, అశ్విని భగవంతు ,శివారెడ్డి, రాజేష్,పుల్లయ్య ,వెంకటస్వామి మరియు మధుసూదన్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నది

# మాదిగలను అణిచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ఖబర్దార్!!

**గంధం పరంజ్యోతి పట్టణ ప్రధాన కార్యదర్శి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)మాదిగలను అణిచివేయడానికే నేడు జరగాల్సిన మాదిగ లక్ష డప్పులు వేయి గొంతుల కార్యక్రమానికి అనుమతి నిరాకరించిన మాదిగ కులాల వ్యతిరేకి రేవంత్ రెడ్డి.ఎస్, సి, కులాల్లోని మాదిగలకు జరుగుచున్న అన్యాయాన్ని బయటకు తీసి ఎస్,సి ఉప కులాలైన మాదిగలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ మొదలగు రిజర్వేషన్ లలో మాదిగలకు జనాభా ప్రకారం వాటా కొరకు 30సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమం చారిత్రత్మకం ,1994నుండి చేస్తున్న ఉద్యమానికి తెలుగు దేశం ప్రభుత్వం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ఎస్,సి, కులాల ఏబీసీడీ ల వర్గీకరణ చేశారు, మాలలు వ్యతిరేకిస్తూ, అసెంబ్లీలో తీర్మానం చేసిన బిల్లును చెల్లదని, పార్లమెంట్ లో చట్టభద్దత కల్పించాలని చెల్లదని కొట్టేయించారు, ఆతరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రాజశేఖర్ రెడ్డి అణిచివేశారు, తెలంగాణ ప్రభుత్వం లో కేసి ఆర్ గారు అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటకు పంపించారు,కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు న్యాయంచేయాలనుకుంటే యు, పి,ఏ, చైర్ పర్సన్ సోనియాగాంధీ చేయొచ్చు కానీ చేయలేదు, సుప్రీం కోర్ట్ ద్వారా ఎస్,సి, వర్గీకరణ రాష్ట్రాలకే అప్పగిస్తున్నాము ఆయా రాష్ట్రాలల్లో పరిస్థితులను బట్టి రాష్ట్రాలకే అప్ప జెప్పారు,సుప్రీం కోర్టు ద్వారా వెలువడిన తీర్పును గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్, సి, ల వర్గీకరణ ఏబీసీడీ లను అమలు పరచాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి హెచ్చరిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకుడు మంద కృష్ణ మాదిగ అల్టిమేట్యం జారిచేస్తూ, తెలంగాణ రాష్ట్రం లోని హైదరాబాద్ లో మాదిగల,లక్ష డప్పులు వేయి గొంతుకలు అనే కార్యక్రమం ఏర్పాటు చేస్తూ, గ్రామ గ్రామాన డప్పులతో ప్రచారం చేయడం జరిగినది, ఈకార్యక్రమానికి ముందు మాలాల సింహ్మా గర్జన కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం జరిగినది, కానీ ఈనెల 7వ తారీకు న జరిగే మాదిగల ఆత్మ గౌరవ లక్ష డప్పులు వేయి గొంతుకల కార్యక్రమానికి కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అనుమతి ఇవ్వక పోగా మాదిగలను అణిచివేయాలని చూస్తున్నాడు, మాదిగల వ్యతి రేకి రేవంత్ మాదిగలను చిన్నచూపు చూస్తున్న నీకు రోజులు దగ్గరపడ్డాయి ఖబర్దార్.



# ఇర్విన్ లో విద్యుత్ లోఓల్టేజ్ సమస్య



మాడ్గుల ఫిబ్రవరి 7 (నిజం చెపుతాం):మాడ్గుల మండలం ఇర్విన్ లొ పోచమ్మ గడ్డ ఎస్సీ కాలనీలో గత నెల రోజుల నుండి విద్యుత్ లోఓల్టేజ్ తో ఇండ్లలో బల్బులు వెలుగక చీకటిలో జీవనం సాగిస్తున్నట్టు కాలనీ వాసులు వాపోయారు.ఈ విషయంపై గత కొన్ని రోజుల క్రితం విద్యుత్ ఏఇ శ్రీనివాస్ రావు కు కాలనీ వాసులు సమస్యను వివరించగా అందుకు సానుకూలంగా స్పందించి సమస్య తీర్చకపోవడంతో గత నెల రోజుల నుండి కాలనీ వాసులు కారు మబ్బులలో జీవనం సాగిస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ఈనెల 10న పర్యటించే మంత్రి సీతక్కకు కాలనీ వాసులు బావండ్లపల్లి కోటయ్య,కొప్పు రాజేష్ కాలనీ వాసులతో కలిసి సంబంధిత అధికారులపై ఫిర్యాదు చేయనున్నట్టు వారు చెప్పారు.ఈ సమస్యపై విద్యుత్ ఏఇ శ్రీనివాసరావును నిజం పత్రిక విలేఖరి పలుమార్లు చరవాణిలో వివరణ కొరకు సంప్రదించగా అందుబాటులోకి రాలేదు.

# 71వ డి ఆర్ యు సి సి సమావేశం...

**- డి ఆర్ సి సి మెంబర్ డి, గోపాల్ నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)సౌత్ సెంట్రల్ రైల్వే హైదరాబాద్ రైల్వే నిలయంలో 71వ డి ఆర్ యు సి సి సమావేశము ఉదయం 11 గంటలకు నుండి 2.00 గంటల వరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ డి ఆర్ డి యు సిసి సభ్యుడు డి.గోపాల్ నారాయణ్ పాల్గొని ఎల్ సి 27 చటన్ పల్లి గేట్ పనులను త్వరగా పూర్తి చేయడం జరగాలని విన్నవించడం జరిగింది. దానికి త్వరలో ప్రారంభిస్తామని రైల్వే మరియు ఆర్అండ్ బి వారు స్పందించారు, మలక్ పేట్ లో హంద్రీ స్టోరేజ్ ఇవ్వాలని రిక్వెస్ట్ చేయగా పది రోజుల్లో స్టాపేజ్ ఇవ్వడం జరుగుతుందని డీసీఎం తెలియజేయడం జరిగింది. షాద్ నగర్ రైల్వే స్టేషన్లో అమృద్భారత్ ఏ బి ఎస్ ఎస్ వర్క్ పనులను చాలా బ్రహ్మాండంగా చేస్తున్నారని మిని ఎయిర్ పోర్ట్ మోడల్ లో తయారు చేస్తున్నందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు రైల్వే సిబ్బందికి ప్రధాని ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. అలాగే షాద్నగర్ జడ్చర్ల రైల్వే స్టేషన్లో ఆర్ పి ఎఫ్





నియమించాలని క్రైమ్ కేసులు తగ్గించడానికి పోస్టు ఇవ్వాలని కోరగా సానుకూలత తెలియజేశారు. క్యాంటీన్లో, ట్రైన్ లో ఫుడ్ ను కల్తీలో లేకుండా ఎంఆర్పిఎస్ ధరలకే సేల్ చేయాలని విజ్ఞప్తి చేయడం జరిగింది చెన్నై ఎగ్మోర్ ట్రైన్ ను రెగ్యులర్ టైం టేబుల్ ఇవ్వాలని తెలియజేయడంలో సానుకూలంగా స్పందించారు. సెవెన్ హిల్స్ షాద్నగర్ జడ్చర్ల లో స్టాప్ ఏజ్ ఇవ్వాలని తెలిపాము. డి గోపాల్ నారాయణ.నిత్యం ప్రజల కోసం ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడ వాలిపోయి ప్రజలకు సపోర్టుగా నిలబడతారు. ఎక్కువగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా హోటల్స్ గాని టీ పాయింట్స్ గాని, తనిఖీలు చేసి శుభ్రంగా ఉంచుకునే విధంగా దిశా నిర్దేశం చేస్తారు.

# మాతా రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి

**- బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో**

నాగర్ కర్నూల్ మండల్ రిపోర్టర్ ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)నేడు బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పీ) ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ బస్టాండ్ కూడలి వద్ద మాతా రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఇంచార్జ్ పృథ్వీరాజ్, జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్ అడ్వకేట్ మాట్లాడుతూ బాబాసాహెబ్ డా అంబేద్కర్ జీవిత పర్యంతం వెన్నుదన్నుగా నిలిచి, ఎన్నో ఆటుపోట్లను తట్టుకుని, ఇ దేశ ప్రజలే తన కుటుంబంగా భావించి అసమాన త్యాగం చేసిన మహా తల్లి రమాబాయి ని కొనియాడారు. తన సొంత బిడ్డలు చనిపోతున్న, చలించకుండా డా.అంబేద్కర్ గారి ఉద్యమానికి పూర్తి తోడ్పాటు అందించిన మహా యోధురాలు మాతా రమాబాయి ని పొగిడారు. ఇ దేశ ప్రజల క్షేమం కోసం అనిర్వచనియమైన ఎన్నో త్యాగాలు చేశారని, వాటిని మాటల్లో పేర్కొనలేమని అన్నారు. మాతా రమాబాయి గారి త్యాగాన్ని భవిష్యత్తు తరాలకు అందించటానికి బిఎస్పీ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఇ కార్యక్రమంలో బిఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు కళ్యాణ్, మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు వంగూరి జయశంకర్, బిఎస్పీ అసెంబ్లీ కమిటీ ప్రధాన కార్యదర్శి మడుపు నాగేష్ (మాజీ డిప్యూటీ సర్పంచ్, నల్లవెల్లి), అసెంబ్లీ కమిటీ కోశాధికారి భాస్కర్, తెల్కపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, అసెంబ్లీ కమిటీ నాయకులు శ్రీ హర్ష ముదిరాజ్, బిఎస్పీ నాయకులు నాగరాజు, శేఖర్, ఈశ్వర్, శ్రీను, రమేష్, సురేష్ మరియు బహుజన నాయకులు మ్యాతరి సత్యం తదితరులు పాల్గొన్నారు.



# ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాలను విజయవంతం చేయండి



**- నూతన జాతీయ విద్య విధానానికి వ్యతిరేకంగా పోరాడాలి**

షాద్ నగర్ నిజం చెపుతాం ఫిబ్రవరి 7 షాద్నగర్ నియోజకవర్గ ముఖ్య కడలిలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు జాతీయ సమితి సమావేశాల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్ మాట్లాడుతూ హైదరాబాద్ లో ఫిబ్రవరి 9..10.. సమావేశాలు ఉంటుందని 9వ తేదీన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సెమినార్ నిర్వహించడం జరుగుతుంది. ఈ సెమినార్ కు ముఖ్యఅతిథిగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి హాజరువుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై మతతత్వ భావజాలాన్ని రుద్దడానికి ప్రయత్నిస్తుందని, విద్యను కాషాయీకరణ, ప్రైవేటీకరణ చేయడానికి ప్రయత్నిస్తుందని తెలిపారు. అంబేద్కర్, భగత్ సింగ్, పెరియర్ మహనీయుల జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల నుండి తొలగిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో హామీల్లో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం బడ్జెట్లో విద్య రంగానికి 15% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్ లో వరుస ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం హాస్టల్లో అమలు చేయడం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో అఖిల భారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని పవన్ చౌహాన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శిలు శివకుమార్ ఆకాష్ నాయక్ ఆమీర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగలను నమ్మించి నట్టేట ముంచిన సీఎం రేవంత్ రెడ్డి దళిత ద్రోహి

**- పానుగంటి సురేష్ కుమార్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)మాదిగల చిరకాల ఆకాంక్ష ఎన్నో పోరాటాలు ఎన్నో ఇబ్బందులు ఎన్నో అవమానాలు ఎదుర్కొని ఎస్సీ వర్గీకరణకు పద్మశ్రీ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ యావత్తు తన జీవితన్ని త్యాగం చేసి వర్గీకరణ కోసం పోరాటాలు చేసి గల్లి నుంచి ఢిల్లీ వరకు అనేక పోరాటాలు చేసి కేంద్రము మెడల వంచి సుప్రీంకోర్టు ద్వారా దేశ ప్రధానమంత్రి మోడీ ని మెప్పించి సుప్రీంకోర్టు ను ఒప్పించి వర్గీకరణకు మార్గం సుగమం చేసి రాష్ట్రాల వర్గీకరణ చేసే దిశగా తీర్పును ఇప్పించి మాదిగలకు న్యాయం జరుగుతుందని ఆశించిన సమయంలో రేవంత్ రెడ్డి జనాభా తమాషా ప్రకారం మాదిగ లు 32 లక్షల 33 వేల 642 మంది తెలంగాణ జనాభాలోనే అత్యధిక సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ మాదిగ కమ్యూనిటీ అత్యధిక జనాభా గలిగిన మాదిగ కమ్యూనిటీకి కేవలం 9 శాతం రిజర్వేషన్లు కల్పించడం కేవలం 15 లక్షల 77వేల 386 మంది ఉన్న మాలలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించడం రేవంత్ రెడ్డి గారు చేసిన భారీ నమ్మకద్రోహం దీన్ని మాదిగ సమాజం ఎప్పటికి క్షమించదు.సుధీర్ఘ 30 ఏళ్ల పోరాటం జరిగిందే మాదిగల సామాజిక న్యాయం కోసం అలాంటిది (తిట్టను పోరా గాడిద కొడకా) అన్నట్లు వర్గీకరణ అమలు చేశామని చెప్తూ ఇంటర్నల్ గా తక్కువ జనాభా ఉన్న మాలలకు ఎక్కువ రిజర్వేషన్ కల్పించడం ఎక్కువ జనాభా ఉన్న మాదిగలకు తక్కువ రిజర్వేషన్ కల్పించడం ఇది నమ్మకద్రోహం వెన్నుపోటు ఇంతకు మించిన భారీ నమ్మకద్రోహం చరిత్రలో ఎవరు చేయలేదు మాదిగలకు కాబట్టి మాదిగ మాదిగ ఉపకులాలు భవిష్యత్తులో రేవంత్ రెడ్డికి రాజకీయ సమాధి కడతారనేది ఘంటాపాఠంగా తెలియజేస్తా ఉన్నాం ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి ఎస్సీ క్లాసిఫికేషన్ ను పున సమీక్షించి న్యాయబద్ధంగా రావాల్సిన 12 శాతం రిజర్వేషన్ను మాదిగలకు కేటాయించవలసిందిగా వనపర్తి జిల్లా దళిత విభాగం పక్షాన డిమాండ్ చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో వనపర్తిజిల్లా దళిత విభాగం నాయకులు వడ్డేమాన్ రవి, ధారపోగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు



# శ్రీకృష్ణ ఆలయ కమిటీ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే

**- ఆలయ నిర్మాణానికి రెండు లక్షల విరాళం అందజేత**
**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఫిబ్రవరి 07 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కొత్తకోట పట్టణ శివారులో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణ ఆలయాన్ని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లాలో ఇంత పెద్ద శ్రీకృష్ణ ఆలయం లేదని ఈ ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టిన శ్రీకృష్ణ కమిటీ సభ్యులందరినీ ఆయన అభినందనలు తెలియజేశారు.ఈ నెల 13, 14, 15 తేదీల్లో నూతన ఆలయంలో శ్రీకృష్ణ విగ్రహా ప్రతిష్ట కార్యక్రమ సందర్భంగా నిర్వహించే ఉత్సవాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయగలరని కోరిన ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థనకు స్పందించిన ఎమ్మెల్యే 2 లక్షల రూపాయల నగదును విరాళంగా అందజేశారు.కార్యక్రమంలో ప్రవీణ్ అయ్య,వెల్టూరు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,చీర్ల శేఖర్,మణిగిల్ల తిరుపతి రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పట్టణ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## చట్టాలపై అవగాహన కల్పిస్తున్న హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్



తల్లాడ ఫిబ్రవరి 7 (నిజం చెప్తాం) ఈరోజు ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక హై స్కూల్ హెచ్ఎం పి నరసింహారావు వి గురవయ్య ఎన్ శ్రీనివాసరావుని మర్యాదపూర్వకంగా కలిసినటువంటి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తేల్లూరి చిన్న ఏసు అదేవిధంగా పిల్లలకు చట్టాలపై హక్కులపై ఫోక్ షో చట్టం ఆన్లైన్లో మోసాలు విద్యా హక్కు చట్టం బాల వివాహ చట్టం బాల కార్మికుల చట్టం తదితర చట్టాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయుటకై అవకాశం ఇవ్వండి అని అడగగా వెంటనే స్పందించి అవకాశం ఇచ్చినటువంటి హెచ్ఎం సార్ కి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తూ అదేవిధంగా 2013 సుప్రీంకోర్టు ఆదేశాల మేరా గవర్నమెంట్ ఆఫీసులలో ఆడపిల్లలు పనిచేసే ప్రదేశాలలో ఇంటర్నల్ కమిటీ వేయాలని అడగగా వెంటనే స్పందించి కమిటీ వేస్తానని చెప్పినటువంటి స్కూల్ యాజమాన్యానికి హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ మీ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క



బోనకల్: ఫిబ్రవరి 7. నిజం చెపుతాం: కాంగ్రెస్ సీనియర్ నాయకులు వెంకటి గోవిందమ్మ దంపతుల కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఉ ఎ ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ నందిని విక్రమార్క ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పీసీసీ మెంబర్ పైడిపల్లికిషోర్ కుమార్ ఉమ్మనేని రమేష్. వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, పాసంగుల కోటేశ్వరరావు, పాసంగుల అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత

**- మృతుడు ఆలపాడు గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తింపు**



బోనకల్, ఫిబ్రవరి 7. నిజం చెపుతాం:బోనకల్ మండలం కలకోట స్టేజి వద్ద రోడ్డు ప్రమాద సంఘటనలో ఒకరు మృత్యువాత పడ్డారు, వివరాల్లోకి వెళ్తే స్థానికులు ఇచ్చిన సమాచారం ప్రకారం మధిర నుండి తన స్వగ్రామం 'బోనకల్ మండల%శీ% లో ఆళ్లపాడు కు బైకు పై వస్తున్న తాళ్లూరి నాగేశ్వరరావు ను ఎదురుగా వస్తున్న బైక్ కలకోట స్టేజి సమీపంలో ఢీ కొట్టడంతో కిందపడి తలకు బలమైన గాయం కావడం తో మృతి చెందారు.. మృతునికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈ వార్త తెలిసి గ్రామంలోని విషాదఛాయలు అలుముకున్నాయి, బోనకల్ ఎస్సై కడగండ్ల మధుబాబు కేసు దర్యాప్తు చేస్తున్నారు,

## మాత రమాబాయి అంబేద్కర్ 127 వ జయంతి




నేరేడుచర్ల ఫిబ్రవరి, 7( నిజం చెపుతాం న్యూస్): నేరేడుచర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాతా రమాబాయి అంబేద్కర్ 127వ జయంతి ఘనంగా నిర్వహించారు . మా కోసం మా భవిష్యత్తు కోసం తన కన్న పిల్లల్ని పోగొట్టుకున్న మాతృమూర్తి రామా బాయ్ మాతృత్వానికి ఎత్తు నిదర్శనం అన్నారు మండల పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎడవెల్లి అరుణ్, ఇంజమూరి పున్నయ్య ఆధ్వర్యంలో మాతా రమాబాయి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో. ఎడవల్లి చంద్రయ్య ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు యడవల్లి అరుణ్ ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు , పట్టణ అధ్యక్షులుఇంజమూరి పున్నయ్య సిద్ధపంగా రామకృష్ణ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ,మాతంగి రామయ్య, నందిపాటి మనోజ్, దూరపల్లి రవి మాతంగి విజయ్ ,పాలకవీడు అధ్యక్షులు మధు ,మచ్చ జాను ,సంతోష్ ,పాల్గొన్నారు.

# అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన...

ఫిబ్రవరి 07 నుండి ఫిబ్రవరి 11 వరకు.శేర్లింగంపల్లి,ఫిబ్రవరి 07(నిజం న్యూస్):– మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూంలో ప్రవేశపెడుతుంది అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శన.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారం,వజ్రాభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తుంది.ఈ ఆభరణాలు అద్వితీయమైన కళానైపుణ్యతతో,అంతులేని హుందాతనంతో కూడినవి.నగిషీ చెక్కిన ప్రతీ ఆభరణం తయారు చేసిన వారి అనుభవం ఇంకా కళాత్మకతకి నిదర్శనంగా నిలుస్తోంది.ఈ అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనని ముఖ్య అతిధులు మలబార్ కస్టమర్స్,మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ టీం మెంబెర్స్,ఉన్నత అధికారులు మరియు శ్రేయోభిలాషుల సమక్షంలో ప్రారంభించారు.అద్వితీయమైన బ్రాండెడ్ ఆభరణాల ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ వారి బ్రాండుల సమాహారం మైన్ ధ్రువీకరించబడిన వజ్రాభరణాలు,వివాహ మరియు పార్టీ సంబరాల కోసం,ఎరా అన్కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి,ప్రెష్య జాతిరత్నాభరణాల సముదాయం,ఎత్నిక్స్ హస్తకళా నైపుణ్యతతో తయారైన ఆభరణాలు,డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్లెట్ పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రదర్శన చందానగర్లో 07 ఫిబ్రవరి నుండి 11 ఫిబ్రవరి వరకు 2025, నిర్వహించబడుతుంది.మలబార్ గోల్డ్ %డ% డైమండ్స్ నిబద్ధతలో భాగంగా,తమ వినియోగదారులకు 11 న్యాయమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర,రాళ్ల బరువు, నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టి,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,పాత బంగారు ఆభరణాలను తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై శూన్య తగ్గింపు,నూరు శాతం బి.ఐ.ఎస్ (హెచ్ యు ఐ డి) హాల్ మార్కుతో ధృవీకరించబడిన స్వచ్ఛమైన బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు




అనుగుణంగా 28–పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన ఐజిఐ మరియు జిఐఎ ధృవీకరించిన వజ్రాభరణాలు,బైబ్యాక్ గ్యారెంటీ,నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్,జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను అందిస్తుంది.

## "ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల లో జాతీయ నులిపురుగుల నివారణ పై శిక్షణ కార్యక్రమం "

**- ప్రభుత్వ వైద్యాధికారి నాగిని.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 7 (నిజం చెపుతాం న్యూస్):ఫిబ్రవరి 10వ తేదీన నిర్వహించే జాతీయ నులి పురుగులు నివారణ కార్యక్రమం" గురించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల యందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వైద్య అధికారి నాగిని మాట్లాడారు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల ఉపాధ్యాయులకు, అంగన్వాడీ టీచర్లకు, శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. 1నుండి 19 సంత్సరాల పిల్లలలో ఎక్కువగా పరాన్న జీవి ద్వారా సంక్రమించే నులి పురుగులు, కోంకి పురుగులు, ఏలిక పాములు ప్రేగుల లో చేరి పిల్లల లో రక్త హీనత,పోషకాలు లోపం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి,వికారం, బలహీనత, బరువు తగ్గడ%శీ% వంటి లక్షణాలు కనబడును. నులి పురుగులు సంక్రమించకుండా భోజనానికి ముందు,టాయిలెట్ ఉపయోగించిన తరువాత ప్రతి సారి చేతులు శుభ్రముగా కడుక్కోవాలి.నులి పురుగులు: నివారణ. కోరకు 1నుండి



2సంత్సరాల పిల్లలకు సగం మాత్ర,2నుండి 19సంత్సరాల పిల్లలకు ఒక అల్బెండ జోల్ 400 మిల్లీ గ్రామ్ మాత్ర అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలో అంగన్వాడీ కేంద్రంలో ఈ మాత్రలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.వ్యక్తీ గత, పరిసరాల పరిశుభ్రత



పాటించాలనికోరారు. ఈకార్యక్రమంలోసి. హెచ్. ఓ. సల్వది. శ్రీనివాస్ , కె.ధనమ్మ సూపర్ వైజర్ జి.ఎం.నర్సయ్య హెల్త్ అసిస్టెంట్ ఆరోగ్య సిబ్బంది,ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన కంప సాగర్ వ్యవసాయ క్షేత్రం శాస్త్రవేత్తలు బృందం..

**- డాక్టర్ .వి .శ్రీధర్ , కే. సంధ్యారాణి, ఏ. రాములమ్మ**

**- సీనియర్ శాస్త్రవేత్తఆధ్వర్యంలోవరి పైర్లు పరిశీలన చేయడం జరిగినది.**

**- 40 రోజుల్లో వరి పైరు ఈనుతున్న పోలాలకుకారణమైన వివరాలను జిల్లా కలెక్టర్ నివేదిక అందిస్తామన్నారు.**

**- మండల వ్యవసాయ అధికారి జావిద్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల ఫిబ్రవరి, 7 ( నిజం చెపుతాం న్యూస్):నేరేడుచర్ల మండలం పెంచికల్ దిన్న గ్రామంలో మండల వ్యవసాయ అధికారి జావిద్ ఆధ్వర్యంలో శుక్రవారం వరి పొలాలను పరిశీలించిన కంప సాగర్ వ్యవసాయ క్షేత్రం నుంచి వచ్చిన శాస్త్రవేత్తలు డాక్టర్. వి శ్రీధర్ సీనియర్ శాస్త్రవేత్త, సంధ్యారాణి అగ్రోమిన్స్ శాస్త్రవేత్త , ఏ రాములమ్మ ప్లాంటేషన్ ప్రొడక్షన్ శాస్త్రవేత్త,కంప సాగర్ వ్యవసాయ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో



పెంచికల్ దిన్న గ్రామంలోవరి పొలాలను ముందు గా ఈనుతున్న వాటిని పరిశీలించడం జరిగినది రైతులతో కూడా ఇప్పటివరకు ఏ. ఏ .పద్ధతులు వరి సాగు చేశారో అన్ని వివరాలు రైతుల దగ్గర నుంచి నమోదు చేసుకోవడం జరిగినది. కంప సాగర్ వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వారిపై 40 రోజుల్లో ఈనెల వరి పేర్లు కారణమైన వివరాలను సూర్యాపేట జిల్లా కలెక్టర్ కి నివేదిక సబ్మిట్ చేస్తారని వ్యవసాయ



శాస్త్రవేత్తలు డాక్టర్ వి శ్రీధర్, కే సంధ్యారాణి, ఏ రాములమ్మ రైతులకుతెలిపారు. శుక్రవారం రోజున, పెన్ పహాడ్ మండలం లో,నేరేడుచర్ల మండలం,పాలకీడు మండలాలలో, వరి పేర్లను సందర్శించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కల్లూరు క్లస్టర్ ఏఈఓ స్నేహలత కంప సాగర్ వ్యవసాయ క్షేత్రం నుంచివచ్చిన శాస్త్రవేత్తలు బృందం, వ్యవసాయ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలు సాధిద్దాం

**- తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీచైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి**

తుంగతుర్తి ఫిబ్రవరి 7 నిజం చెపుతాంబడుగు బలహీన వర్గాలు పేద ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని తుంగతుర్తి మార్కెట్ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూబడుగు బలహీన వర్గాల కోసం పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సర్దార్ పాపన్న గౌడ్ వారి పోరాట స్ఫూర్తిని మనం ఆదర్శంగా తీసుకోవాలి అని,ఆయన ఆశయ సాధనకోసం అందరం పనిచేయాలిఆయన పోరాట స్ఫూర్తి ని మనం అలవర్చుకోవాలి... సర్దార్ సర్వాయి పాపాన్న గౌడ్ పోరాట చరిత్రను,వారసత్వాన్ని ముందు తరాలకు,అందించే ప్రయత్నం చేయాలి అని చైర్మన్ అన్నారుఈ కార్యక్రమంలో బండపల్లి శ్రీను,మొగుళ్ళ శ్రీరాములు,మారగాని వెంకటాచలం, బూడిద మల్లయ్య, మద్దెల సురేందర్ బండపల్లి బుచ్చి రాములు, బండపల్లి సాయిలు,బండపల్లి లింగయ్య(పోస్ట్) కనుకటి యాదగిరి, మారగని వెంకన్న గౌడ్ బండపల్లి యాదగిరి, బండపల్లి సాగర్, మొగుళ్ల రవి , మొగుళ్ళ వెంకన్న, పూజల కోటయ్య,కొత్వాలా ఉప్పలయ్య,ముత్యం ప్రసాద్,బత్తిని లింగయ్య, బత్తిని నారాయణ, భూపతి వెంకన్న



అండెం శ్రీరాములు బత్తిని లక్ష్మయ్య, బూడిద శ్రీనివాస్ బండపల్లి మహేష్ , బండపల్లి చంద్రు, బండపల్లి సంపత్ బూడిద శ్రీకాంత్, బండపల్లి జలంధర్ మారగని రమేష్ బండి మహేష్, బండి అనిల్,బత్తిని కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు

## బాలికల ఆరోగ్య పై అవగాహన సదస్సు




హుజూర్ నగర్ ఫిబ్రవరి 7 నిజం చెప్పుతా న్యూస్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హుజూర్నగర్ నందు శుక్రవారం బాలికల యుక్త వయసులో ఎదుర్కొనే ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ గంపల శిరీష యుక్త వయసులో బాలికలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల పట్ల సుదీర్ఘంగా వివరిస్తూ బాలికలలో నెలకొన్న సమస్యలను చక్కగా వివరించారు. విద్యార్థినులు అడిగిన సమస్యలకు పరిష్కారం చూపుతూ ముందు జాగ్రత్తల గురించి అర్థమయ్యే విధంగా ఓపికగా వివరించారుపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి జయప్రద మాట్లాడుతూ పాఠశాలల్లో చదివే విద్యార్థులు బీద పిల్లల అవడం చేత వీరికి ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శైలజ, ఆర్ విజయ, షబానా, మాధవి, కరుణ,అపర్ణ జీవన,రామనరసమ్మ, కమలమ్మ, విజయలక్ష్మి ,జానీ బేగం,వనజ, పీడీ జనార్దన్ రెడ్డి మొదలగు వారు పాల్గొన్నారు.

